జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

మంగళవారం, మే 21, 2024 పేజీలు : 05

## పక్కా ప్రణాళికతో పనులు పూర్తి చేయాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి
### అమ్మ ఆదర్శ పాఠశాల కింద మరమ్మతు పనులపై సమీక్ష



రాజన్న సిరిసిల్ల, మే 20, (ప్రజాజ్యోతి): అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఆయా స్కూళ్ళలో మరమ్మతు పనులు పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేయాల్సిన మరమ్మతు పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసీ హాలులో జిల్లాలోని ఈఈలు, ఎంపీడీఓలు, ఏఈలతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. స్కూళ్ళలో నీటి సరఫరా, విద్యుత్ పరికరాల ఏర్పాటు, మిగతా 2లో..

## ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి

### 7 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ



సిరిసిల్ల, మే 20, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సమ్మికృత జిల్లా సముదాయం కలెక్టరేట్ కార్యాలయంలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న జోగినపల్లి భాస్కరరావు 7000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఎసిబి అధికారులు పట్టుబడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ వెంకటేష్ సుమారుగా నాలుగున్నర లక్షలతో నిర్మించిన స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ బిల్లు కోసం నాలుగు నెలలుగా తిప్పతూ, చీఫ్ ప్లానింగ్ అధికారికి పంపించడం కోసం 8 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. దీనితో వెంకటేష్ ఏసీబీ ని ఆశ్రయించినట్లు ఏసీబీ డిఎస్పి వివి రమణమూర్తి తెలిపారు. అనంతరం ఏసీబీ అధికారులు పథకం ప్రకారం వల వేయడంతో సోమవారం 7000 రూపాయలు నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్యాండ్ గా భాస్కర్ రావును పట్టుకున్నారు. భాస్కర్ రావును అరెస్టు చేసి కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నట్లు డిఎస్పి తెలిపారు. అవినీతి అధికారులతో పీడించబడుతున్న బాధితులు ఏసీబీ డిఎస్పి 9154388954, సర్కిల్ ఇన్స్పెక్టర్లు 9154388955,9154388596 నెంబర్లను సంప్రదించాలని డిఎస్పి రమణమూర్తి సూచించారు.





# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

## ఈ నెలాఖరు వరకు 100% పూర్తి కావాలి

- రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి..
- తడిసిన ధాన్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి..
- కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్వీ కర్ణన్

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి జిల్లాలోని అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో పాటు పలు శాఖల అధికారులతో వరిధాన్యం కొనుగోళ్లపై జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్వీ కర్ణన్ సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపెల్లి జిల్లాల వారీగా వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై వివరాల అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు ఇంకా ఎంత ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రావాల్సి ఉంది.. ఎన్ని కేంద్రాల్లో కొనుగోళ్ళు పూర్తయ్యాయి. 100% ఎప్పటివరకు పూర్తి చేస్తారు. రైతులకు తొందరగా డబ్బులు అందుతున్నాయా.. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..అని జిల్లాల వారీగా రివ్యూ చేశారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ మిగతా 2లో..

## సకాలంలో మిల్లులకు ధాన్యం తరలించాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



జగిత్యాల ప్రతినిధి, మే 20 (ప్రజా జ్యోతి) : రైతుల నుండి కొనుగోలు చేసిన వరి పంటను వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం జగిత్యాల గ్రామీణ మండలం చల్ గల్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా తేమ శాతం పరిశీలించి వెంటనే తూకం వేసి వరి పంటను సంచుల్లో వేసి వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. ఏదైనా సమస్య ఉత్పన్నం మిగతా 2లో..

## కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలకు ప్రత్యేక అభినందనలు

### అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే– 20: కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలలో పరిజ్ఞానాన్ని అందించి పంట ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అదనపు కలెక్టర్ జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. భారతదేశంలో కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లాలో స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం సోమవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ను సమీకృత జిల్లా మిగతా 2లో..

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

మొదటిపేజీ తరువాయి..
వర్షం వల్ల మొలకెత్తిన, తడిసిన ధాన్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాంటి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. ఈ ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ కు ఉపయోగించేలా చూడాలని తెలిపారు. ఈ మేరకు రైస్ మిల్లర్లకు ఆదేశాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఎక్కడ రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 100% వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేస్తూ ధాన్యం అమ్మిన రైతులకు సత్వరమే డబ్బులు అందేలా చూడాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన కష్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ దాదాపు 100% పూర్తయ్యేలా అదనపు కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ఎవరు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. ఏమైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్, పెద్దపెల్లి, జగిత్యాల, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, శ్యాంప్రసాద్ లాల్, రాంబాబు, ఖీమా నాయక్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రజినీకాంత్, మార్కెటింగ్ అధికారి పద్మావతి, డీఆర్డీఓ శ్రీధర్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికతో పనులు పూర్తి చేయాలి



మొదటిపేజీ తరువాయి..
మరుగుదొడ్ల మరమ్మతు, నీటి సదుపాయం, పాఠశాలల ఆవరణలో మరమ్మతు తదితర పనులపై ఆయా మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఎన్ని స్కూళ్లలో పనులు మొదలు పెట్టారు? ఎన్ని పూర్తి అయ్యాయో చర్చించారు. పనులు నాణ్యతతో చేయించాలని, ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనులు గడువులోగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈఓ రమేష్ కుమార్, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అనిత సింగనాథ్, డీపీఓ వీర బుచ్చయ్య, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలి

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్
- అకాల వర్షా ల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- గర్రెపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే – 20: జిల్లాలో యాసంగి పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ రాష్ట్ర సంచాలకులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్ అన్నారు. సోమవారం వైద్య, ఆరోగ్య శాఖ రాష్ట్ర సంచాలకులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్ అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్.వి. కర్ణన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. యాసంగి సీజన్ లో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, ధాన్యం కొనుగోలు పూర్తి చేసిన తర్వాత కొనుగోలు కేంద్రాలను మూసివేయాలని, అకాల వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించిన కలెక్టర్ యాస్మిన్ భాష



మల్యాల, మే 20 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో జూన్ 1వ తేదీ శనివారం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఉత్సవాల గోడ పత్రిక (వాల్ పోస్టర్),కరపత్రములు,ఆహ్వాన పత్రికలును జిల్లా కలెక్టర్ కార్యాలయములో కలెక్టర్ యాస్మిన్ భాష సోమవారం ఆవిష్కరించారు. పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా మే 30వ తేదీ గురువారం నుండి జూన్ 1వ తేదీ శనివారం వరకు ఉత్సవాలు నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) దివాకర,కలెక్టరేట్ ఏఓ హన్మంత రావు,ఆలయ ఈఓ చంద్ర శేఖర్,డిప్యూటీ ఈఓ అంజయ్య పాల్గొన్నారు.



## సకాలంలో మిల్లులకు ధాన్యం తరలించాలి

మొదటిపేజీ తరువాయి..
అయినపుడు వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన వరి పంటను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అనంతరం రైతులతో కలెక్టర్ మాట్లాడారు. పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.



## మున్నూరుకాపు సంఘం తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా చిరంజి తిరుపతి నియామకం



ప్రజా జ్యోతి,కరీంనగర్ టౌన్: మున్నూరుకాపు సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలో మండల అధ్యక్షులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అందరి నిర్ణయం మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా కొత్తపల్లి మండలం అసిఫ్ నగర్ బావు పేట గ్రామానికి చెందిన చిరంజి తిరుపతి పటేల్ ను కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిరంజి తిరుపతి మాట్లాడుతూ మున్నూరు కాపు కుల అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ కుమార్ కు, మరియు కుల బాంధావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం తెలంగాణ మండలాధ్యక్షులు జిల్లా బాడీ సభ్యులు పాల్గొన్నారు

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జూన్ -6 సాయంత్రం 5 గంటల లోపు కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి
- 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతీ), మే– 20: 2024–25 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు జూన్ 6 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. మూడవ తరగతిలో లంబాడ బాలికలకు ఒకటి, బాలురకు ఒకటి, ఎరుకుల బాలురకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు. ఐదవ తరగతిలో గోండు బాలురకు ఒకటి, 8వ తరగతి లో లంబాడ బాలికలకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 6లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి జూన్ 12న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9652118867 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలకు ప్రత్యేక అభినందనలు



మొదటిపేజీ తరువాయి..
కలెక్టరేట్ లో కలుసుకొని స్వర్ణోత్సవ వేడుకలకు సంబంధించిన టార్చ్ ను అందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, భారతదేశంలో డాక్టర్ మోహన్ సింగ్ మెహత కమిటీ సిఫారసు మేరకు మొట్ట మొదటగా కృషి విజ్ఞాన కేంద్రంను పాండిచ్చేరి 1974 మర్చి 21న స్థాపించారని, అప్పటి నుండి ఇప్పటి వరకు మన దేశంలో 731 కృషి విజ్ఞాన కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రాలు ముఖ్యంగా రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలలో పరిజ్ఞానాన్ని అందించి పంట ఉత్పత్తి సామర్థ్యాని పెంపొందించడమే కాకుండా జిల్లాలోని రైతుల యొక్క సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. రైతులకు నూతన వంగడాలను పండించి అందించడమే కాకుండా క్షేత్ర పరిశీలనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, పత్రిక మాధ్యమాల ద్వారా సలహాలు, సూచనలు అందించడం ద్వారా రైతులకు సేవ చేయడం జరుగుతుందని, నూతన వ్యవసాయ పద్ధతులను రైతులకు నేర్పుతారని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న ఈ స్వర్ణోత్సవాల సందర్భంగా శాస్త్రవేత్తల బృందాన్ని అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం ఖిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. శ్రీనివాస్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం డాక్టర్ వై వెంకన్న, బి భాస్కర రావు , డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ కిరణ్ పెల్లి, బి.నవ్య, డాక్టర్ అర్చనలు పాల్గొన్నారు.



## జాతీయ బీసీ సంఘం మండలాధ్యక్షునిగా హరిప్రసాద్

కథాలాపూర్, మే 20(ప్రజాజ్యోతి): జాతీయ బీసీ సంక్షేమ సంఘం కథలాపూర్ మండల అధ్యక్షునిగా పోతారం గ్రామానికి చెందిన పులి హరిప్రసాద్ ను నియమిస్తూ ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు ఉత్తర్వు లు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు బ్రహ్మండబేరి నరేష్ ఆదేశాల మేరకు నియా మకాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మేళ శంకర్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు, కోరుట్ల పట్టణ అధ్యక్షులు బాలే అజయ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు జిల్ల మమత, ఉపాధ్యక్షులు బాలే మహేష్, జనరల్ సెక్రెటరీ ఎడ్ల శ్రీశైలం, సభ్యుల కునరపు గణేష్, పెద్ది అనీల్, భార్గవ్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హనుమాన్ మాల ధరించిన స్వాములకు అన్నదానం



సుల్తానాబాద్ మే 20 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని హనుమాన్ మాలధారణ చేసిన స్వాములకు అన్నదానం చేసిన 2వ వార్డ్ కు చెందిన పూసల అనిత-లక్ష్మణ్ కుమారుడు పూసల సాయికుమార్. ఈసందర్భముగా హనుమాన్ గురుస్వామి నిట్టురి అనిల్ అధ్వర్యములో అధిక హనుమాన్ మాల ధరించిన స్వాములు అన్నదానంలో పాల్గొన్న ఈకార్యక్రమము హనుమాన్ భజనలతో. రామ కీర్తనలతో అందరికీ శ్రీ రాముని దీవెనలు..ఆశీస్సులు ఉండాలని హనుమాన్ స్వాములు దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హనుమాన్ స్వాములు, భక్తులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ ఆస్పత్రి రికార్డులను
# పరిశీలించిన డిఎంహెచ్ఓ

మల్యాల, మే 20 (ప్రజా జ్యోతి) మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం డిఎంహెచ్ఓ డాక్టర్ పుప్పాల శ్రీధర్ మరియు డాక్టర్ ఎ శ్రీనివాస్ ఇమ్యూనిసషన్ ప్రోగ్రాం ఆఫీసర్లు తనిఖీ చేసి అన్ని ప్రోగ్రామ్స్ యొక్క వివరాలు అడిగి తెలుసుకొని సంబంధిత రిజిస్టర్స్ మరియు రికార్డులు పరిశీలించారు.టీబి మరియు షుగర్ పేషెంట్ లను రెగ్యులర్ గా పరీక్షలు నిర్వహించాలని,ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని మరియు ఏఎన్ సి కేసులను రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ పుప్పాల శ్రీధర్,డిఐఓ డాక్టర్ ఎ.శ్రీనివాస్,ఎంఓ డాక్టర్ మౌనిక,డీపీఎమ్ఓ దేవుసింగ్,హెచ్ఈఓ ఏ రమేష్,పిహెచ్ఎన్ నాగలక్ష్మి, హెల్త్ సూపర్ వైసర్ సునంద,రోహిదాస్, ల్రమణమ్మ ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.



# చట్టబద్ధ హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

**ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకన్న**



గోదావరిఖని, మే 20 (ప్రజా జ్యోతి) రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధ హక్కుల సాధన, రక్షణ కోసం ఉద్య మించాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకన్న పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని గాంధీనగర్ ఐఎఫ్టియు కార్యాలయంలో జిల్లా కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు స్థితిగతులపై చర్చించినట్లు చెప్పారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేసిందని, కార్మిక వర్గం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి బడా పారిశ్రామిక శక్తులు, పెట్టుబడిదారులకు అనుకూలంగా 4 కోడులుగా తీసుకొచ్చి కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా చేసిందన్నారు. 2016లో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీం కోర్టు తీర్పును నరేంద్ర మోడీ ప్రభుత్వం పక్కన పెట్టిందని, కాంటాక్ట్ కార్మికుల కనీస వేతనాల జీవోలను అమలు చేయకుండా వారి జీవితాలతో ప్రభుత్వాలు,యాజమాన్యాలు చెలగాటం ఆడుతున్నాయన్నారు. జిల్లాలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు ఇతర చట్టబద్ధ హక్కులు అమలు చేయడంలో పరిశ్రమల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ప్రతి నెల కార్మికులకు ఇచ్చే జీతాలు కూడా సరిగ్గా ఇవ్వలేని పరిసితి నెలపొందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఎన్టీపీసీ, ఆర్ ఎ.ఫ్, సి ఎల్, సోలార్, సింగరేణి జిల్లాలోని ఇతర పరిశ్రమల యాజమాన్యాలు కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు, మౌలిక సదుపాయాలు అమలు చేయాలని వెంకన్న డిమాండ్ చేశారు.లేనియెడల ఆయా పరిశ్రమల ముందు ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయల్లో జో వీఉంటుందని హెచ్చరించారు.జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ. కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, సహాయ కార్యదర్శి కొంద్ర మొగిలి, ఎం.దుర్గయ్య,బి.బుచ్చయ్య, కే.ఎల్లయ్య, కాదాశీ లింగమూర్తి, ఎడ్ల రవికుమార్,డి.రాజేశం, ఎస్. రమేష్, ఎన్.రాజేందర్, తిప్పని రాంకీ, బి.కొమరయ్య, డి. బుచ్చమ్మ, పి.వెంకటస్వామి, కాంతయ్య, బండ పద్మ, కే.రాజేశం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలన్ని వార్తలకు పరిమితం

**రైతులను ఆగం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**కనీస సౌకర్యాలు లేని ఐకెపి సెంటర్లు**
**బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి**

జమ్మికుంట,మే20( ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని,రైతుల పంటలు పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి బోనస్ అందించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల తహశీల్దార్ కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు తోడు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణితో ఈ ప్రాంతంలోని రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ జిల్లా నాయకత్వం పిలుపు మేరకు రైతుల ఇబ్బందులను తెలుసుకోవడానికి, రెండు రోజులుగా వడ్ల కల్లాల సందర్శించమని రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశామని, వడ్ల కొనుగోలు ప్రక్రియ ఆలస్యం చేస్తుండటంతో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిద్రాహారాలు మాని కొన్ని రోజులుగా పడిగాపులు కాస్తున్నారని మండిపడ్డారు... దీనికితోడు అకాల వర్షాల నుంచి కాపాడేందుకు సరిపడ టార్పలిన్ కవర్లు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం విఫలమైందని ఎద్దేవా చేశారు.. దీంతో పదే పదే తడుస్తున్న ధాన్యాన్ని తిరిగి అరబెట్టేందుకు రైతులు తిండితిప్పలు మాని అష్ట కష్టాలు పడుతున్నారని అన్నారు.. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆదేశాలకు అనుగుణంగా పనులు జరగక పోవడం వారి పనితీరుకు నిదర్శనం.. తాలు, తరుగు, తేమ పేరుతో క్వింటాలుకు 5 నుండి 10 కిలోలు కోత పెడుతూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు. ఇచ్చిన హామి ప్రకారం కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా క్వింటాలుకు రూ.200 నుండి రూ.500 ల వరకు రైతులు నష్టపోతున్నారు.సిఎం ఆదేశాలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని వార్త లో తప్ప నిజానికి అమలు కావడం లేదని అన్నారు..ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కంకణాల సురేందర్ రెడ్డి,మట్ట పవన్ రెడ్డి,గుత్తికొండ రాంబాబు, నర్రా మధుకర్ రెడ్డి,జంగం సమ్మయ్య, కళాల సంజీవ్,పుట్ట శ్రీధర్,చల్ల జగన్ రెడ్డి,మామిడి విజయ్,నరెడ్ల అనిల్,శ్రీకాంత్, గాజ రవితేజ,మట్ట అరవింద్ తదితరులు పాల్గొన్నారు.




**ఐఐటీ,జెఇఇ-2024 బి.ఎఆర్ సిహెచ్. బి.ప్లానింగ్ ఫలితాలలో**

# "అల్ఫోర్స్" కు అద్భుత ర్యాంకులు







ప్రజాజ్యోతి, కరీంనగర్ సోమవారం ప్రకటించబడిన ఐఐటీ జెఇఇ 2024 బి.ఆర్క్ బి. ప్లానింగ్ ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలుపుటకు సంతోషిస్తున్నాను.వినాయక్ గుగులోత్ బి.ఆర్క్ లో 403 వ ర్యాంకు, బి.ప్లానింగ్లో 375 వ ర్యాంకు సాధించాడు. బి. ఆర్క్ లో కె.హర్షితరెడ్డి 535, వై.శివమణి 936, ఏ. మౌనిక 1239, టి. పూజిత 1359, ఐ. యోషిత 2096, సి. అర్షిత 2439, ఎస్. సాయిప్రసన్న 2511, అర్. మణిశ్రీ 3516 వ ర్యాంకు సాధించగా కె. శ్రేష్ఠ బి.ఆర్క్ లో 4292 ర్యాంకు, బి. ప్లానింగ్ లో 2498 వ ర్యాంకు సాధించింది. పోటీ పరీక్షలలో మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుతంగా రాణిస్తున్నారు. పటిష్ట ప్రణాలికతో విద్యా భోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని ఈ సంధర్భముగా తెలియజేశారు. జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను వారి తల్లిదండ్రులను మన స్ఫూర్తిగా అభినందించారు. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన మా అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో
## ప్రతిభ పురస్కార్ అవార్డుల ప్రధానం

మెట్ పల్లి ప్రతినిధి మే 21 (ప్రజా జ్యోతి) : మెట్ పల్లిలో పదవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ విద్యార్థులను 40 మందిని ఎంపిక చేసి, పట్టణంలోని చైతన్య నగర్ లోని వాసవి గార్డెన్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి మైలారపు లింబాద్రి, పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు లు ప్రతిభ పురస్కార్ అవార్డులను ప్రధానం చేశారు. విద్యార్థిని విద్యార్థులను శాలువులతో సన్మానించి, మెడల్స్, ప్రశంస పత్రాలను అందించారు. పేద కుటుంబాలకు చెందిన ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు చదువు కోసం ఎల్లవేళలా నిరంతరం అండగా నిలుస్తామని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి లింబాద్రి పట్టణ అధ్యక్షులు రాంబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలోఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారం రాంబాబు, కార్యదర్శి రవి, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్,వాసవి విద్యా కమిటీ అధ్యక్షులుపడిగెల శ్రీనివాస్, దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్, సేవాదళ్ అధ్యక్షులు దొంతుల సంతోష్, యువజన సంఘం అధ్యక్షులు చకినం కేదార్నాథ్, సాంస్కృతిక కమిటీ అధ్యక్షులు చింతల కుమార్, పుల్లూరు నవీన్, శివరాత్రి నందయ్య, దేవరశెట్టి మహేష్, మహాజన్ శిరీష, మైలారపు లక్ష్మి, మైలారం సంతోషిని లతో పాటు తదితరులు పాల్గొన్నారు.





## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అడిషనల్ జడ్జి

మల్యాల, మే 20 (ప్రజా జ్యోతి) మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని సోమవారం హైదరాబాద్ అడిషనల్ న్యాయమూర్తి పాండు రంగారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయ అధికారులు అర్చకులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



మెట్ పల్లి ప్రతినిధి మే 20 (ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలను రెండవ రోజు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ వేద పండితులు శ్రీ చక్రపాణి మాధవచార్యులు, ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, శ్రీవారి అభిషేకం,ద్వాజపాఠదిశం, ద్వజారోహనం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయితీ నుండి పుస్తె, మట్టెలు గ్రామ, ఆలయ అభివృద్ధి కమీటి సభ్యులు ఆలయం వరకు మేళ తాళాల మధ్య ఎదురుకొలు కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్వామి వారి కల్యాణ సన్నిధిలో శ్రీ లక్ష్మి వేంకంటేశ్వర స్వామి కళ్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండగగా జరిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం, సంతానం కొరకు దంపతులకు గరుడ ప్రసాదాన్ని పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమీటి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల నుండి భక్తులు విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

**బీజేపీ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి**

వేములవాడ, మే 20, (ప్రజాజ్యోతి): అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవోకి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతు ధాన్యం కొనుగోలు పట్ల నిర్లక్ష్యం చేయడం వల్ల అకాల వర్షాలకు దాన్యం తడిచి ముద్దయినదని తెలిపారు. ఆరు కాలం కష్టపడి పండించిన పంట వర్షానికి తడవడముతో రైతు లబోదిబోమంటున్నాడని, వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి తడిచిన ధాన్యంతో పాటు తాలుతరుగు తేమ పేరు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికలలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, 500 రూపాయల బోనస్, రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. అలాగే అకాల వర్షాలకు మామిడి రైతులు చాలా నష్టపోయారని, కాబట్టి వారికి కూడా ఒక ఎకరానికి 20వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కృష్ణస్వామి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు స0టి మహేష్, పట్టణ అధ్యక్షులు సంతోష్ బాబు, అర్బన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బూర శేఖర్ లు పాల్గొన్నారు.



## జూలై 3 నుంచి 12 వరకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

**జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే- 20: జూలై 3 నుంచి జూలై 12 వరకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు (సంగీతకారుడు) రిక్రూట్‌మెంట్ ర్యాలీ 3 ఎ.ఎస్.సి ఎయిర్ ఫోర్స్ సంస్థ కాన్పూర్, 7 ఎ.ఎస్.సి, 1 కబ్బన్ రోడ్, బెంగళూరు (కర్ణాటక) లలో పాల్గొనడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెళ్లి కాని భారతీయ పురుషులు & ఆడవారి కోసం అగ్నివీర్వాయుడు (సంగీతకారుడు) కోసం రిజిస్ట్రేషన్ ఆధారిత రిక్రూట్‌మెంట్ ర్యాలీని నిర్వహిస్తోందన్నారు. దీనికి సంబంధించి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 3 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్, కాన్పూర్, 7 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్,బెంగుళూరులో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ద్వారా అగ్నివీర్ వాయు (మ్యూజిషియన్) ఇంటెక్ 01/2025 రిక్రూట్‌మెంట్ కోసం జాబ్ నోటిఫికేషన్ జారీ చేయబడిందని అన్నారు. అగ్నిపథ్ పథకం ప్రవేశంతో, క్లరికల్/టెక్నికల్ కేడర్‌లో ఉద్యోగ అవకాశం ఇప్పుడు 4 సంవత్సరాల సర్వీసుకు పరిమితం చేయబడుతుందని, అభ్యర్థులలో 25 శాతం మందికి శాశ్వత ప్రవేశం కల్పించబడు తుందని అన్నారు. అభ్యర్థి అవివాహితులై, 02 జనవరి 2004 నుంచి 02 జూలై 2007 (రెండు తేదీలు కలుపుకొని) మధ్య జన్మించి ఉండాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల/బోర్డు నుండి కనీస పాస్ మార్కులతో మెట్రిక్యులేషన్/ 10వ తరగతి ఉత్తీర్ణత లేదా సమాన విద్య కలిగి ఉండాలని, అభ్యర్థులు టెంపో, పిచ్, ఒక పూర్తి పాట పాడడంలో ఖచ్చితత్వంతో సంగీతంలో ప్రావీణ్యం కలిగి ఉండాలని, వారు ఒక ప్రిపరేటరీ ట్యూన్, ఏదైనా సంజ్ఞామానాలను అంటే స్టాఫ్ నొటేషన్/టాబ్లేచర్/టానిక్ సోల్ఫా/ హిందుస్తానీ, కర్నాటిక్ మ్యూజిక్ మొదలైనవాటిని ప్రదర్శించగలగాలని తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు 22 మే , 2024 ఉదయం 11 గంటలకు నుండి 05 జూన్ రాత్రి 11 గంటల వరకు వెబ్ పోర్టల్ https://agnipathvayu.cdac.inలో రిక్రూట్‌మెంట్ ర్యాలీలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిక్రూమెంట్ ర్యాలీకి సంబంధించి పూర్తి వివరాల కోసం https:// agnipathvayu.cdac.in వెబ్ సైట్ ను సందర్శించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అసంఘటిత రంగ కార్మికులకు చట్టాలపై అవగాహన సదస్సు

రాజన్న సిరిసిల్ల, మే 20, (ప్రజాజ్యోతి): జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేశ్ ఆధ్వర్యంలో పట్టణంలోని బేడ బుడగ జంగాల కాలనీలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాత ఇనుప సామాను రంగంలో పనిచేసే కార్మికులకు, వివిధ ప్రదేశాల్లో కూలి పనులు చేస్తున్న వారికి కార్మిక చట్టాలు వర్తిస్థాయి అని తెలిపారు. ఇలాంటి అసంఘటితరంగాలలో పనిచేసే కార్మికులు, కూలీలు తప్పనిసరిగా స్థానిక కార్మిక అధికారి కార్యాలయంలో లేబర్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని, కార్మిక కార్డు ఉండడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం నుండి లభించే పథకాలకు అర్హులవుతారని తెలిపారు. కార్మిక కార్డు ఉండటం వలన పిల్లల వివాహ సమయంలో, లేదా ప్రసవించినప్పుడు, దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి అంగవైకల్యం సంభవించిన, మరణించిన వివిధ ఆర్థిక సమస్యల పరిస్థితులలో ప్రభుత్వము కల్పించే స్కీముల ద్వారా ఆర్థిక లబ్ధి పొంద వచ్చునని తెలిపారు. కార్మిక కార్డు గడువు ముగియకుండా ఉన్నప్పుడే పునరుద్ధరించు కోవాలని ఒకవేళ గడువు ముగిస్తే ఏ విధంగా పునరుద్ధరించుకోవాలో తెలిపారు. అలాగే ఏదైనా చెట్టు పరమైన సమస్య వచ్చినపుడు జిల్లాను ఆశీర్వాధికార సంస్థ ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ గారితో పాటు, లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, మరియు కార్మికులు ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.



## యువకులు క్రీడా రంగాల్లో రాణించాలి

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈర్లపల్లి రాజు**



వేములవాడ, మే 20, (ప్రజాజ్యోతి): చందుర్తి మండలంలోని మల్యాల గ్రామంలో నిర్వహించినటువంటి క్రికెట్ టోర్నమెంట్లో యువకులు అన్ని రంగాలతోపాటు క్రీడా రంగాల్లో రాణించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈర్లపల్లి రాజుగారు అన్నారు. మల్యాల గ్రామంలోని భీమ్ యువసేన యూత్ కి క్రికెట్ కిట్టుని అందజేశారు. ఈ సందర్భంగా ఈర్లపెల్లి రాజు మాట్లాడుతూ యువకులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ క్రీడా రంగాల్లో రాణించాలని అన్నారు. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా క్రీడారంగంలో తనకున్న ప్రతిభను కనబరచాలని అన్నారు. ఈ సందర్భంగా భీమ్ యువసేన యూత్ సభ్యులు ఈర్లపెల్లి రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్ యువసేన యూత్ అధ్యక్షులు లక్కే సాగర్, అక్షయ్, కిరణ్, ఉదయ్, శేఖర్, కిరణ్, అజిత్,ప్రమోజ్, భీమ్ యువసేన యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పద్మ అవార్డులకై దరఖాస్తుల ఆహ్వానం

రాజన్న సిరిసిల్ల, మే 20, (ప్రజాజ్యోతి): జాతీయ స్థాయి పద్మ అవార్డులు 2024 కై జిల్లాలోని చేనేత కార్మికులు, అనుబంధ కార్మికుల నుండి దరఖాస్తులను ఆహ్వానించారు. 26 జనవరి 2025 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇచ్చే పద్మ అవార్డుల కొరకు నైపుణ్యం కలిగిన చేనేత, అనుబంధ కార్మికులు వివరాలతో కూడిన దరఖాస్తులను కోరుతూ సంచాలకులు చేనేత, జౌళి శాఖ, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు ఆదేశించారు. ఇట్టి దరఖాస్తులను చేనేత కార్మికులు వారి వివరాలను పద్మఅవార్డ్స్. గావ్.ఇన్ లో నమోదు చేసుకోవాలి, ఆన్లైన్ లో నమోదు చేసిన దరఖాస్తులను మాత్రమే దృవీకరించబడును. ఆసక్తి కలిగిన చేనేత కార్మికులు మే 25 లోగా వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసుకొని అట్టి దరఖాస్తును సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ కార్యాలయంలో సమర్పించాలి. పూర్తి వివరాలకు సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ కార్యాలయంలో సంప్రదించాలి

## 23న ప్రారంభం కానున్న దోస్తీ మీట్-2024 క్రీడా పోటీలు

**మండల స్థాయిలో గెలిచిన జట్లకు జిల్లా స్థాయి పోటీలు**

**ఎస్పీ అఖిల్ మహాజన్**




రాజన్న సిరిసిల్ల, మే 20, (ప్రజాజ్యోతి): గ్రామీణ ప్రాంత యువతలో శక్తివంతమైన సామర్థ్యాలను వెలికి తీయడానికి,చేడు అలవాట్లవైపు దారిమల్లకుండా, మాధకద్రవ్యాల వినియోగం ద్వారా కలిగే అనర్థాల పట్ల యువతలో అవగాహన పెంపొందించడం కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో దోస్తీ మీట్ - 2024 క్రీడా (కబడ్డీ, వాలీబాల్ ) పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమావారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ - 2024 లో భాగంగా గ్రామీణ ప్రాంత యువత శక్తిసామర్థ్యాలను వెలికి తీయడానికి,యువత చేడు అలవాట్ల వైపు దారిమల్లకుండా ,మాధకద్రవ్యాల వలన కలుగు అనార్ధలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి ఈ నెల 23 తేదీ నుండి ప్రతి మండల కేంద్రాల్లో కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని,ఆసక్తి గల యువతి, యువకులు తమ తమ జట్ల వివరాలు మీ పోలీస్ స్టేషన్ల పరిధిలో 22 వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని, 23 వ తేది గురువారం నుండి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు తదుపరి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతున్నారు.దోస్తీ మీట్ 2024 క్రీడా పోటీలలో క్రీడాకారులు, యువతి , యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావు



మెట్ పల్లి ప్రతినిధి మే 20 (ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మండలంలోని సంస్థాన్ బండ లింగాపూర్ గ్రామంలో వెలసిన రేణుక ఎల్లమ్మ అమ్మవారిని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం దర్శించుకున్నారు. ఎల్లమ్మ జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట మెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తీపి రెడ్డి అంజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, నారాయణ గౌడ్, రామానుజమ్, డబ్బా రాజారెడ్డి, నరసయ్య, సంతోష్ రెడ్డి అక్క పెల్లి నాయిని సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న
## ఆటో డ్రైవర్ కు ఆర్థిక సహాయం

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 19: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్ద రాతుపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కుంట దీపక్ అనారోగ్యంతో కరీంనగర్ పట్టణంలోని అపెక్స్ ప్రైవేట్ ఆసుపత్రిలో పది రోజుల నుండి చికిత్స పొందుతున్నా దుచికిత్స పొందుతున్న బాధితుడికి తోటి ఆటో డ్రైవర్లు8 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారుఈ కార్యక్రమం లోఆటో యూనియన్అధ్యక్షుడుచాంద్ పాషా ఉపాధ్యక్షుడు మేకల కుమార్అలెంకి అశోక్అల్లం శంకర్రాజు నరేష్ తదిత రులు పాల్గొన్నారు

## నేడు జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు

**జెడ్పీ సి.ఈ.ఓ. నరేందర్**

**మే 21న 1వ, 2వ, 3వ,4వ, 5వ, 6వ, 7వ స్థాయి కమిటీ సమావేశం**

పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే -20: మే 21న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించ నున్నట్లు జెడ్పీ సి.ఈ.ఓ. కె.నరేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 21న ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 1వ, 2వ, 4వ, 7వ స్థాయి కమిటీ సమావేశం జెడ్పీ చైర్మన్ పుట్టా మధూకర్ అధ్యక్షతన,అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 3వ, 5వ, 6వ స్థాయి కమిటీ సమావేశం సంబంధిత స్థాయి సంఘం అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించనున్నట్లు, ఈ సమావేశాలకు గౌరవసభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జెడ్పీ సిఈఓ ఆ ప్రక టనలో కోరారు.

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం
## కోసం దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -20: ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ కొరకు ఆసక్తి గల బాల, బాలికలు తమ దరఖాస్తులను జూలై 31 లోగా సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తరపున ఇవ్వనున్న ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార జాతీయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2024-25 సంవత్సరానికి సంబంధించి అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు జూలై 31 లోగా ఆన్లైన్ లో దరఖా స్తులు చేసుకోవాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాల, బాలికలు ఆవిష్కరణ, సృజనాత్మక, సామాజిక సేవ పర్యావ రణం, క్రీడలు, కళలు, సంస్కృతి సైన్స్ టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలల నుంచి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నామని, ఆసక్తి, అర్హత గలవారు జూలై 31 లోపు ఆన్ లైన్ http://awards.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాల కొరకు 9032427241 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జంట హత్య కేసులో నిందితుల అరెస్ట్

**జగిత్యాల డిఎస్పీ రఘు చందర్**



జగిత్యాల, మే 20 : (ప్రజాజ్యోతి) జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామంలో దీటి శ్రీనివాస్, దీటి మహేష్ లను దారుణంగా హత్య చేసిన కేసులో నిందితులను జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ అరెస్ట్ చేశారు. సోమవారం నిందితులను అరెస్టు చేసిన అనంతరం డిఎస్పీ వివరాలు వెల్లడించారు. ఈ నెల 16 గురువారం అర్ధరాత్రి గోపులాపూర్ గ్రామానికి చెందిన బుర్ర నవీన్, జగిత్యాలకు చెందిన అతని స్నేహితులు జికూరి పవన్, మొగిలిపాల రాజేందర్, బొమ్మల వెంకటేష్, నాచుపల్లి గంగరాజం @ మనోజ్, చింతల శేషు, చొప్పరి అజయ్ అనే ఆరుగురు అదే గ్రామానికి చెందిన దీటి శ్రీనివాస్, దీటి మహేష్ లను ఇంటి కొనుగోలు విషయంలో పాత గొడవలు మనసులో పెట్టుకొని ఇనుప పైపులు, కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేయగా శ్రీనివాస్ అక్కడే చనిపోయాడు. తీవ్రంగా గాయపడిన మహేష్ ను అంబులెన్స్ లో ఆసుపత్రికి తర లించారు. దీనిపై బుగ్గారం పోలీస్ స్టేషన్లో శ్రీనివాస్ అక్క అటికేటి మమత ఫిర్యాదు మేరకు బుగ్గారం ఎస్సై ఎం శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారని, గోపులాపూర్ గ్రామంలో దీటి తార మరియు ఆమె కుమారుడు శ్రీనివాస్ లు 2018 సంవత్సరంలో తార తన బంధువు నాగుల అంజయ్య, అతని కుమారుడు రాజేష్ వద్ద ఇప్పుడు వాళ్లు ఉంటున్న ఇంటిని కొన్నారు. కానీ ఇదే ఇంటిని 2017 సంవత్సరంలో అంజయ్య తమకు అమ్మాడని తార ఇంటి పక్కనే ఉన్నటువంటి బుర్ర లక్ష్మి, ఆమె కొడుకులు నాగరాజు, నవీన్ లు కోర్టును ఆశ్రయించడం జరిగింది. 2023 లో కోర్టు ఆ సివిల్ కేసును కొట్టివేసింది. అప్పటినుండి ఆ రెండు కుటుంబాల మధ్య విభేదాలు ఉన్నాయి.మే 12న జగి త్యాలలో ఉంటున్న బుర్ర లక్ష్మి, నాగరాజు, వెంకటమ్మ, పూజ, నవీన్ లు ఎల్లమ్మ పట్నాల గురించి గోపులాపూర్ గ్రామంలోని తమ ఇంటికి వచ్చి ఉంటున్నారు. మే 16న రోజు రాత్రి వారి ఇంటి పక్కన ఉన్న దీటి తార, కొడుకు శ్రీనివాస్, దీటి మహేష్ లు దారిలో మంచం వేసుకొని తమకు అడ్డంగా పెట్టారని గొడవ జరిగింది. అట్టి గొడవ అనంతరం బుర్ర నవీన్ తమ ఇంటి పక్కన ఉన్న దీటి శ్రీనివాస్, అతనికి సహకరిస్తున్న దేటి మహేష్ లను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకొని అదే రోజు రాత్రి తమ స్నేహితులైన జికూరి పవన్, మొగిలిపాల రాజేందర్, బొమ్మల వెంకటేష్, నాచుపల్లి గంగరాజం @ మనోజ్, చింతల శేషు, చొప్పరి అజయ్లను జగిత్యాల నుండి పిలిపించుకొని వారికి తమ గొడవ విషయం చెప్పి ఎలాగైనా శ్రీనివాసును, మహేష్ ను చంపాలని ఉద్దేశంతో వారు ఇంటి వద్ద ఉన్నది చూసి పై వారందరూ ఆ ఇంటికి వెళ్లి ఇనుప రాడ్లు కర్రలతో దాడి చేసి విచక్షణారహితంగా కొట్టి చుట్టుపక్కల వారు రాగా అక్కడి నుండి తమ వాహనాల్లో పారిపోయారు. దీటి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందగా, మహేష్ వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతూ చనిపోయాడు. సోమవారం బుగ్గారం ఎక్స్ రోడ్ లో వాహనాల తనిఖీ చేస్తుండగా పై నిందితులు తమ వాహనాలలో వెళుతుం డగా పట్టుకొని వారి వద్ద నుండి హత్యకు ఉపయోగిం చిన ఇనుప పైపులు, కర్రలు, ఒక కారు,మోటార్ సైకిళ్లు (2) మరియు సెల్ ఫోన్స్ (7) స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి గొడవకు కారణమైన బుర్ర లక్ష్మి, నాగరాజు, వెంకటమ్మ, పూజలపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి అని డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో ధర్మపురి సీఐ ఏ రాం నరసింహారెడ్డి బుగ్గారం, ధర్మపురి, వెల్గటూరు, గొల్లపల్లి ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం
## రాష్ట్ర నాయకుడు పిట్టల భూమేష్ జన్మదిన వేడుకలు



సిరిసిల్ల, మే 20, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లాలోని ప్రముఖ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం న్యాయ సలహాదారు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పిట్టల భూమేష్ ముదిరాజ్ 50వ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు సోమవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాల పైగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు వారిసారథబారకల్లో తల్లోనాలుకగా ఉంటూ ప్రజా పోరాటాలు చేసిన నాయకుడు పిట్టల భూమేష్ అని, ముదిరాజు సామాజికవర్గ సమస్యలపైన, బిసి,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రయోజనాల కోసం పరితపిస్తూ అనునిత్యం ప్రజల్లో ఉన్న నాయకుడు పిట్టల భూమేష్ అని కొనియాడారు. ప్రజా ప్రయోజనం కోసమే రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ బలోపేతంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల సంఘం వ్యవస్థాపకుడు బొడ్డు దేవయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏరెడ్డి మల్లారెడ్డి,జిల్లా అధ్యక్షుడు మిర్యాల్కార్ శ్రీనివాస్, ఎడ్ల రాజ్ కుమార్, ఉస్మానియా యుని వర్సిటీ జాక్ నాయకుడు లింగంపల్లి రవితేజ, సామల వెంకన్న, లింగంపల్లి మధూకర్, సంపునూరి మల్లేశం గౌడ్,గుడిసె రమేష్, లింగంపల్లి మహేష్ సందీప్ కుమార్, అందె ఈశ్వర్,అందె శ్రీనివాస్, సాయి చంద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

**సిరిసిల్ల ఇంచార్జ్ డిఎస్పీ నాగేంద్రాచారి**

**డబ్బులు వసూళ్లకు పాల్పడిన రిమాండ్**



రాజన్న సిరిసిల్ల, మే 20, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిరిసిల్ల ఇంచార్జ్ డిఎస్పీ నాగేంద్రా చారి అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలం నర్సక్కపేట గ్రామానికి చెందిన ర్యాగటి మల్లయ్య అనే వ్యక్తి 2018 సంవత్స రంలో నర్సక్కపేట గ్రామానికి చెందిన కొత్త లింగ రెడ్డి, బొల్లా రాము, తిప్పారవేని చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తులను హుస్నాబాద్ చెందిన ( ప్రస్తుతం సిరిసిల్ల పట్టణం) కారునాథం శివకృష్ణ అనే వ్యక్తి పరిచయ చేయగా, కారునాథం శివకృష్ణ అనే వ్యక్తి డబ్బులు తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తాడని వారికి నమ్మబలికి వారి వద్ద నుండి 2023 సంవత్సరంలో పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో, సింగరేణి ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేసి వారి వద్ద నుండి 6,50,000 రూపాయలు తీసుకొని తప్పించుకొని తిరుగుతుండగా శివకృష్ణను సోమవారం రోజున ఉదయం 11 గంటలకు ఇల్లంతకుంట బస్టాండ్ వద్ద అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు..ఉద్యోగాలు ఇప్పిస్తామని యువతను తప్పుదోవ పట్టించి, వారి వద్ద నుండి భారీ మొత్తంలో నగదును వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారి పై కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. కష్టపడి చదువుకొని ప్రభుత్వ నోటిఫికేషన్ల నియమావళి ప్రకారం అర్హతలు సాధించి ఉద్యోగాలు సాధిం చాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ,అలాంటి వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



వేములవాడ, మే 20 :( ప్రజా జ్యోతి) వేములవాడ పట్టణంలో సోమవారం సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను ఎన్టీఆర్ అభిమాని నేరెల్ల కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకు న్నారు.ఈ సందర్భంగా నాంపల్లి గుట్ట వెంకటేశ్వర ఆలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు, రాజన్న ఆలయం ఆవరణలో బిక్షాటకులకు ఆలూ బిర్యాని ప్యాకెట్స్ పంపిణీ చేశారు. అనంతరం జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం



కొడిమ్యాల,మే 20,(ప్రజా జ్యోతి): చిన్ననాటి కాలంలో వారితో పాటు చదువుకున్న మిత్రుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబా నికి తోటి విద్యార్థులు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన కొత్తూరి మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.దీంతో అప్పట్లో మహేష్ తో పదోతరగతి వరకు చదువుకున్న మిత్రులం దరూ కుటుంబ పరిస్థితిని చూసి చలించి రూ.25 వేలు ఆర్థికసాయం అందించారు.భవిష్యత్తు లో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.